APTEL/25/A2844

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 01    సంచిక : 33    క్రిష్ణా, సోమవారం 27-10-2025    పేజీలు : 4    వెల. 2/-







## నాసిరకంగా నాణ్యత లోపించిన రూ.20 నోట్లు..!!




**పెడన ,(క్రై%శీ% కౌంటర్) అక్టోబర్ 26** ప్రస్తుతం చలామణి అవుతున్న మిగతా నోట్లతో పోల్చుకుంటే కొత్త 20 రూపాయల నోట్లు నాసిరకంగా ఉంటున్నాయి. దీంతో అవి తక్కువ సమయంలోనే పూర్తిగా బలహీనంగా మారి చిరిగి పోతుండటంతో క్షేత్రస్థాయిలో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి.
షాపు లు, దుకాణలా యజమానులు వాటిని తీసుకునేందుకు నిరాకరిస్తున్నారు. అయితే వినియోగదారులకు మాత్రం అవే అంటగడుతున్నారు. తిరిగి అదే నోట్లను ఇతరులు తీసుకోవడం లేదు.

ఈ నేపథ్యంలో ప్రతిరోజు షాపులు, ఇతర వాణిజ్య సముదాయాలు, పండ్ల దుకాణాల వద్ద వీటి వద్దే తరచూ గొడవలు నడుస్తున్నాయి. సాధారణంగా కరెన్సీ నోట్ల జీవితకాలం పది సంవత్సరాలు ఉంటుందని, కానీ కొత్తగా వచ్చిన 20 రూపాయల నోట్లు అంత నాణ్యతగా ఉండకపోవడంతో ఇక్కట్లు తప్పడం లేదని వ్యాపారులు చెబుతున్నారు. ఈ విషయంలో ఆర్.బి.ఐ దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నేడు, రేపు భారీ వర్షాలు..
# జిల్లాకు రెడ్ అలర్ట్



ఒంగోలు, అక్టోబరు 26 : బంగాళాఖాతం లో ఏర్పడిన తీవ్ర వాయుగుండం మరింత బలపడి తుఫాన్‌గా మారనుంది. మంగళవారం రాత్రికి కాకినాడ ప్రాంతంలో తీరం దాటే అవకాశం ఉన్నట్లు విపత్తుల నివారణ శాఖ హెచ్చరించింది. దాని ప్రభావంతో సోమ, మంగళవారాల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తుఫాన్ తీవ్రత అధికంగానే ఉండొచ్చన్న సంకేతాలతో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆదివారం సీఎం చంద్రబాబు నాయుడు కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి పలు ఆదేశాలు ఇచ్చారు. వాతావరణ శాఖ ఏప్రాంతంలో ఎలాంటి పరిస్థితి ఉండవచ్చున్న దానిపై స్పష్టత ఇచ్చింది. ఆ ప్రకారం సోమ, మంగళవారాలు జిల్లాకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. దీంతో యంత్రాంగం మరింత అప్రమత్తమైంది. తుఫాన్ ప్రత్యేక అధికారిగా నియమితులైన కోన శశిధర్ ఆదివారం సాయంత్రం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను, భారీ వర్షాలు కురిస్తే ఎదుర్కొనేందుకు ప్రణాళికలను కలెక్టర్ రాజాబాబు నేతృత్వంలో అధికారులు వివరించారు. మండలాలకు స్పెషల్ ఆఫీసర్లుగా నిమితులైన జిల్లా అధికారులంతా ఎక్కడికక్కడ స్థాని క అధికారులతో సమావేశాలు నిర్వహించారు. ప్రత్యేకించి తీర ప్రాంతంలోని మండలాలపై ప్రత్యేక దృష్టి సారించారు. తుఫాన్ హెచ్చరికలపై ఊరూరా ప్రచారం నిర్వహించారు.

అల్లకల్లోలంగా సముద్రం తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలతోపాటు 60-80 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. అదివారమే సముద్రం అల్లకల్లోలంగా కనిపించింది. అలలు ఎగసి పడుతున్నాయి. సాధారణం కంటే కొంత ముందుకు వస్తున్నాయి. సోమవారం నాటికి జిల్లాలోని పలు తీర ప్రాంతాల్లో సముద్రం ఇంకా ముందుకు తోసుకువచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

ఒడ్డుకు చేరిన పడవలు

మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రభుత్వ రెడ్ అలర్ట్ ప్రకటించటంతో అధికారుల సూచన మేరకు జిల్లాలోని తీరప్రాంత గ్రామాల మత్స్యకారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గత అనుభవాల దృష్ట్యా పడవలను, వలలను తీరానికి దూరంగా చేర్చుకునే పనిలో నిమగ్నమయ్యారు. అలలు తీరం దాటి వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో గతం కంటే దూరంలో మెరక ప్రాంతాలకు చేర్చుకుంటున్నారు.

జూనిత్యావసరాలు.. పునరావాస కేంద్రాలు సిద్ధం తుఫాన్ ప్రభావం మూడురోజులు కొనసాగే అవకాశం ఉండటంతో అధికారులు నిత్యావసర సరుకులను సిద్ధంగా ఉంచారు. ప్రత్యేక కోటా కింద బియ్యాన్ని అన్ని తీరప్రాంత మండలాల రేషన్ దుకాణాలకు తరలించారు. కొత్తపట్నం

2లో

## పొట్ట దశలో ఉన్న వరి పంటలు

తుఫాన్ ల వల్ల చేతికి అంది వచ్చిన వరి పంటను నీటి పాలు




**పెడన,( క్రై%శీ% కౌంటర్ )అక్టోబర్ 26** కృష్ణాజిల్లాలో మో%శీ%ధా, తుఫాన్ వల్ల చేతికి వచ్చే వరి పంటకు నష్టం.. మో%శీ%ధా తుఫాన్ ప్రభావంతో జిల్లాలోని రైతులు తీవ్ర బైందోళన చెందుతున్నారు. సాధారణంగా 120 రోజుల్లో చేతికి వచ్చే ఖరీఫ్ వరి పంట ప్రస్తుతం 90 రోజులు దాటి పాలు పోసుకునే (పొట్ట) దశలో ఉంది. ప్రతి ఏటా ఈ సమయంలో వచ్చే తుఫానుల వల్ల పంట నష్టం జరుగుతూనే ఉంది. తుఫాన్లు తాకిడికి పంటలు నాశనం అయ్యే పరిస్థితులు ఉన్నాయని రైతులు ఆందోళన చెందుతూ బిక్కు బిక్కుమంటూ ఉన్నారు.

## తుఫాన్ ప్రభావం వల్ల ప్రజలకు ఆస్తి నష్టం ప్రాణ నష్టం కలగకుండా చర్యలు తీసుకోండి కాగిత



**కృత్తివెన్ను,( క్రై%శీ% కౌంటర్) అక్టోబర్ 26** మంతా తుఫాను ప్రభావం కరణం గా తీర ప్రాంతం ఐన కృత్తివెన్ను మండలం లో ఎటువంటి ప్రాణ నష్టం గానీ, ఆస్తి నష్టం గానీ జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించిన పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తుఫాన్ కారణంగా ప్రజలు అందరు కూడా అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు..ఈ కార్యక్రమంలో తుఫాన్ స్పెషల్ అధికారులు, ప్రభుత్వ అధికారులు, మండల కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ జిల్లాలకు తీవ్ర ప్రభావం ఉండబోతుంది




**మచిలీపట్నం,(క్రై%శీ% కౌంటర్ )అక్టోబర్ 26**ముందే ప్లాన్ చేసుకొండి.
ఆంధ్రప్రదేశ్ లో ఈ జిల్లాలకు తీవ్ర ప్రభావం వుండబోతుంది. (1) బాపట్ల (2) కృష్ణా(3) గుంటూరు (4)ఏలూరు (5) తూర్పుగోదావరి జిల్లా (6) పశ్చిమగోదావరి (7) కోనసీమ (8) కాకినాడ (9) అనకాపల్లి (10) విశాఖ జిల్లా.

బి అలర్ట్ పై పది జిల్లా వాసులు %ఽ% రైతులు ఈ నెల 28%ఽ% ,29 తారీఖు లో అంటె మంగళ, బుధ వారాల్లో అత్యంత అప్రమత్తంగా వుండండి. చెట్లు విరగిపడవచ్చు. కరెంటు స్తంభాలు పడవచ్చు. కరెంటు వుండపోవచ్చు మీ ట్యాంకులలో ముందుగానే నీరు నింపండి. మంచి నీరు కొరత రావచ్చు. కొళాయి లు రాకపోవచ్చు. పై ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాలు నీట మునిగ వచ్చు. కాబట్టి లోతట్టు ప్రాంత ప్రజలు వారి విలువైన సామగ్రి ని ముందుగానే జాగర్త తీసుకొండి. బయట ప్రయాణాలు మానండి. ఇంటి పట్టునే వుండండి.

## 'మొంతా' తుఫాన్‌తో ఏపీలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు

కంట్రోల్ రూమ్ నెం.112, 1070, 1800 425 0101
- శ్రీకాకుళం నెం. 08942-240557
- విజయనగరం నెం. 08922-236947
- విశాఖపట్నం నెం. 0891-2590102/100
- అనకాపల్లి నెం.08924-222888
- కాకినాడ నెం.0884-2356801
- కోనసీమ నెం. 08856-293104
- పశ్చిమ గోదావరి నెం.08816-299181
- కృష్ణా జిల్లా నెం. 08672-252572
- బాపట్ల నెం. 08643-220226
- ప్రకాశం నెం. 98497 64896
- నెల్లూరు నెం.0861-2331261, 79955 76699
- తిరుపతి నెం. 0877-2236007



**క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::: ఏలూరు జిల్లా ముదినేపల్లి:::::::** ఏం.పీ. పుట్టా మహేష్ కుమార్ పర్యటన విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చిన చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి ఈనెల ది:28న ఏం.పి.పుట్టా మహేష్ కుమార్ మండలంలోని బొమ్మినంపాడు గ్రామంలో మధ్యాహ్నం 4గంటలకు సీ.సీ.రోడ్ ని ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొంటారని,అక్వా రైతులుతొ కలసి పాల్గొని చెరువులు పరిశీలిస్తారని, 4:45నిముషాలకి పెద్దగొన్నూరు గ్రామంలో కే.ఎల్.నారాయణ నివాసంలో ఎన్.డీ.ఏ.కూటమి నాయకులు,కార్యకర్తలతొ కలసి పరిచయ కార్యక్రమం లో పాల్గొంటారని,సాయంత్రం 5:30నిముషాలకు సింగరాయపాలెం లోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం లో స్వామి వారిని దర్శిస్తారని, 6:20నిముషాలకి పేరూరు గ్రామంలో సీ.సీ.రోడ్ ని ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొంటారని, రాత్రి 7:30 నిముషాలకి పెనుమల్లి గ్రామంలో బొర్రా చలమయ్య గెస్ట్ హౌస్ లో విందు కార్యక్రమం లో పాల్గొంటారని, ముదినేపల్లి మండలం లోని ఎన్.డీ.ఏ.కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా తెలియచేసారు

# 30 రోజులు.. 100 ప్రసవాలు!

చింతూరు, అక్టోబరు 26 30 రోజుల్లో 100 ప్రసవాలతో అల్లూరి సీతారామ రాజు జిల్లాలోని చింతూరు ఏరియా ఆసుపత్రి రికార్డు సృష్టించింది. దీంతో ఐటీడీఏ పీవో శుభం నొక్వాల్ ఆదివారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోటిరెడ్డి, గైనకాల జిస్టులు డాక్టర్ రమణా రావు, డాక్టర్ శశికళను అభినందించారు. మొ న్నటి వరకు గర్భిణులకు ప్రసవ తీరులో కాసింత సమస్య ఉందంటే చాలు ఇక్కడ నుంచి తెలంగాణలోని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి హుటా హుటిన తరలించేవారు. ఈ క్రమంలో గర్భిణుల తో సహా ఆయా కుటుంబాలు నానా అవస్థలు పడాల్సివచ్చేది. ఒక్కోసారి ప్రాణాంతక పరిస్థితి ని ఎదుర్కోవాల్సి వచ్చేది. అంతేకాక పలు సంద ర్భాల్లో పరిస్థితి విషమించడం, అక్కడి ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి రావడం తదుపరి పేద, ఆదివాసీ కుటుంబాలు ఆసుపత్రుల బిల్లుల కోసం అప్పుల పాలైన సందర్భాలు ఉన్నాయి. ఇ టీవల చింతూరు ఆసుపత్రిని ప్రభుత్వం కమ్యూ నిటీ హెల్త్‌సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేయడంతో పా టుగా అదే దశలో ప్రత్యేక వైద్య నిపుణులను అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రధానంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎంవీ కోటి రెడ్డి స్వయంగా అనస్థిసియా డాక్టర్ (మత్తు మందు వైద్యుడు) కావడం అదేదశలో ఇరువురు గైనకాల జిస్టులను ప్రభుత్వం ని య మించడంతో ప్రసవ వైద్యసేవలు మరింత అందుబాటులోకి వ చ్చాయి. అం తేకాకుం డా ప్రసవాలకు తెలం గాణకు తరలించాల్సిన అవసరం దాదాపు లేకం డా పోయింది. ఇటీవల ప్రసవాలపై ఆసుపత్రి సూపరింటెండెంట్ కోటిరెడ్డి బృందం ప్రత్యేక దృష్టి సారించింది. మరోవైపు సాధారణ కాన్పుల కు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇక ప్రత్యేక వసతుల తో కూడిన నవజాతి శిశు కేంద్రం (ఎస్ఎన్‌సీ యూ) ఏర్పాటుచేయడం ఆ మేరకు ప్రత్యేక వై ద్యనిపుణుడిని నియమించడంతో శిశుమరణాల సంఖ్య గణనీ యంగా తగ్గింది. ఈ క్రమంలో ఈ ఏడాది జనవ రిలో 64, ఫిబ్రవరి 48, మార్చి 50, ఏప్రిల్ 68, మే 48, జూన్ 54, జులై 50, ఆగస్టు 92, సెప్టెంబరు 95, ఇక సెప్టెంబరు 26 నుంచి అక్టోబరు 26 వరకు 30 రోజుల్లో 100 ప్రసవాల టార్గెట్‌ను సాధించి జిల్లా రికార్డును సొంతం చేసుకోవడంతో ఉన్నతాధికారుల నుంచి ఆసుప త్రి వైద్యులు,సిబ్బంది అభినందనలు అందుకున్నారు.

# 15రోజులుగా అవస్తాలు పడుతున్న 21వార్డు ప్రజలు..!

పైప్ లైన్ కోసం పగలకొట్టిన రోడ్డు..పని జరగక..రోడ్డు నిర్మాణం లేక తీవ్ర ఇబ్బందులు..!
మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి..!





**ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి మున్సిపాలిటీ,అక్టోబర్ 26(క్రైం కౌంటర్ డెస్క్):** మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు లో నీటి పైప్ లైన్ కోసం రోడ్డు ను 15 రోజుల క్రితం పగలకొట్టించారు అధికారులు.రోజులు గడుస్తున్నా పగలకొట్టిన రోడ్డు నిర్మించాకపోవడం తో విధి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు స్కూల్ బస్సు ఎక్కే చిన్న పిల్లలు, నివసించే ప్రజలు వారి వాహనాలను సైతం ఊరి చుట్టూ తిప్పుకు వెళ్ళవలసిన పరిస్థితి నెలకుంది,రోడ్డు పగలకొట్టిన నటి నుండి అధికారులు కన్నెత్తి చూడకపోవటంతో ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు.అలాగే ఈ సమస్యపై మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి పనులు చేపట్టాలని విజ్ఞప్తి చెస్తున్నారు.

# ఘనంగా రాష్ట్రా స్థాయి 'ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ అండ్ ప్రొఫెసర్స్ యూనియన్' సమావేశం..!

**ప్రైవేట్ ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డు-ఆరోగ్య భీమా కల్పించాలని వినతి..!**
**ముఖ్య అతిధిగా పాల్గున్న శరత్ చంద్ర ఐ ఏ ఎస్ అకాడమీ చైర్మన్ శరత్ చంద్ర..**







**ఎన్టీఆర్ జిల్లా,నందిగామ,అక్టోబర్ 26(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ కారిక్రమం ఆదివారం నాడు కె వి ఆర్ కళాశాలలో ప్రైవేటు టీచర్స్ లెక్చరర్స్ ప్రొఫెసర్ యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కే.బాబ్జి. ఈ కారిక్రమానికి ముఖ్య అతిధిగా శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీ చైర్మన్ శరత్ చంద్ర పాల్గొని విద్యార్థుల్ని ఉద్దేశించి ప్రశాంగించారు పదో తరగతి తర్వాత ఎటువంటి కోర్సులు తీసుకోవాలి ఏ కోర్సులు తీసుకుంటే విద్యార్థులు ఉన్నత స్థానాలకు విద్యార్థులు చేరుకుంటారు అనే అంశాలను తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు చదువులో ఉన్నత లక్ష్యాన్ని సాధించడానికి ఎటువంటి కోర్సులు చేస్తే ముందుకు వెళ్తారో ఆలోచన చేయాలని సందేశామిచ్చారు. ముందుగా ఈ కార్యక్రమంలో 'జయ సిద్ధార్థ స్కూల్' విద్యార్థిని ఉమా వెన్నెల కూచిపూడి నాట్యంతో అందరినీ అలరించగా 'సన్రైజ్ స్కూల్' విద్యార్థులు దేశం మనదే అనే ఆట పాటతో అందర్నీ ఆకర్షితులను చేశారు. ప్రైవేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ బచ్చులకూర పుష్పరాజ్ తోపాటు విశిష్ట అతిథులుగా పాల్గున్న 'అప్స డెమొక్రటిక్ యూనియన్' అధ్యక్షులు జి మోహన్ రావు మరియు 'అప్స్మా' ప్రైవేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తులసి ప్రసాద్ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్స్ లో పనినిచేస్తూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ స్కూల్ యాజమాన్యాలకు తెలియపరుస్తూ ప్రైవేటు ఉపాధ్యాయులు సరైన వేతనాలు జీవన భద్రత లేదని పాఠశాల యాజమాన్యాలకు వివరిస్తూ వారు మానవతా దృక్పథంతో సరైన వేతనాలు ఇవ్వాలని ఈసిఐ,పిఎఫ్ లాంటి సౌకర్యాలు కల్పించాలని పాఠశాల యాజమాన్యాలను కోరారు. అలాగే ప్రైవేట్ స్కూల్ టీచర్స్ ని ప్రభుత్వం గుర్తించాలని, సంక్షేమ పథకాల్లో ప్రైవేటు టీచర్స్ ని భాగస్వామ్యం చేయాలని,ప్రభుత్వం ప్రైవేట్ టీచర్స్ కు గుర్తింపు కార్డు ఇవ్వాలని, వారి కుటుంబాలని దృష్టిలో పెట్టుకొని మెరుగైనా ఆరోగ్య భీమా కల్పించాలని కోరారు. అనంతరం 106 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు నిర్వాహకులు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నరేంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రహ్మం, రాష్ట్ర నాయకులు సూర్యం, కోశాధికారి వెంకటేశ్వరరావు, 400వందల మంది ప్రైవేట్ స్కూల్స్ టీచర్స్, స్కూల్స్ యాజమాన్యాలు ఈ కారిక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# మొంథా తుపాను హెచ్చరిక.. ఎలర్ట్ అయిన ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం..!

**గ్రామ, వార్డు సచివాలయం యూనిట్‌గా నిరంతరం పర్యవేక్షణ..**
**తుపాను జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించండి..**
**ఎక్కడా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించకూడదు..**
**-జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




**ఎన్టీఆర్ జిల్లా, అక్టోబర్ 26,(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** మొంథా తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఎక్కడా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించకుండా మండల స్థాయిలో విపత్తు స్పందన బృందాలతో పాటు గ్రామ, వార్డు సచివాలయం యూనిట్‌గా సిబ్బంది పటిష్ట సమన్వయంతో, ముందు జాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.

ఆదివారం కలెక్టర్ లక్ష్మీశ.. ఆర్‌డీవోలతో పాటు రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్, పౌర సరఫరాలు, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణా నదితో పాటు వాగులు వంకల్లో నీటి ప్రవాహాలను పర్యవేక్షిస్తూ.. అటువైపు ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. వర్షాలు, గాలుల సమయంలో ప్రయాణాలు చేయకుండా అవగాహన కల్పించాలని.. పశువులను చెట్ల కింద, స్తంభాలతో కట్టకుండా చూడాలని పేర్కొన్నారు. రైతులకు అందుబాటులో ఉండి అవసరమైన సహాయసహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. వైద్య సంరక్షణ అవసరమైన రోగులు, గర్భిణీలను సమీప ఆసుపత్రుల్లో చేర్చాలని సూచించారు. అధికారులు, సిబ్బంది 24%శ%7 పాటు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని.. ఏదైనా అత్యవర పరిస్థితి ఉంటే కమాండ్ కంట్రోల్ కేంద్రం (91549 70454)కు నివేదించాలని సూచించారు. ప్రమాదకరంగా ఉన్న హోర్డింగులను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న భవంతులను గుర్తించి అందులో ఎవరూ ఉండకుండా.. పునరావాస శిబిరాలకు తరలించి అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. చేపల వేటకు నదిలోకి మత్స్యకారులు వెళ్లకుండా ఆయా గ్రామాల ప్రజలకు హెచ్చరికలు జారీచేయాలన్నారు. ఒకవేళ చెట్లు, స్తంభాలు ఎక్కడైనా పడిపోతే వెంటనే తొలగించేందుకు అవసరమైన సామగ్రిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ముందు జాగ్రత్తగా కొత్త స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. విధుల నిర్వహణలో నిబద్ధత, నిరంతర అప్రమత్తతే ప్రజల భద్రతకు భరోసానిస్తుందని.. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. టీసీలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి తదితరులు పాల్గొన్నారు.

తుపాను కమాండ్ కంట్రోల్ కేంద్రాల ఫోన్ నెంబర్లు
- కలెక్టర్ కార్యాలయం (91549 70454)
- విజయవాడ ఆర్డీవో కార్యాలయం: 0866 2574454
- నందిగామ ఆర్డీవో కార్యాలయం: (78930 53534)
- తిరువూరు ఆర్డీవో కార్యాలయం: (83098 36215)

# విధ్వంసం తప్పదా..?



**మచిలీపట్నం,(క్రై%శీ% కౌంటర్) అక్టోబర్ 26**మొంధా తుఫాను ప్రభావం రాష్ట్రంపై గట్టిగానే ఉంటుందని భారత వాతావరణ శాఖ చెబుతోంది.
తీరం దాటి క్రమంలో సముద్రం అల్లకల్లోలంగా మారుతుందని స్పష్టం చేసింది.
గంటకు 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని%ౌ% భారీ వర్షాలు సైతం నమోదవుతాయని చెబుతోంది.
గతంలో హుద్ హుద్, తితలి వంటి తుఫాన్లు ఏపీకి అపార నష్టం కలిగించాయి.
మరోసారి అటువంటి హెచ్చరికలే వస్తుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.
ప్రధానంగా ఉభయగోదావరితో పాటు విశాఖపట్నం, జిల్లాలకు భారీ హెచ్చరికలు వస్తున్నాయి.
ఉత్తరాంధ్రతో పాటు కృష్ణా జిల్లాలో సైతం ఈ తుఫాను ప్రభావం అధికంగా ఉంటుంది.
మరోవైపు తీరం వెంబడి ఉన్న పోర్టుల్లో ఒకటో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు..

# నేడు, రేపు భారీ వర్షాలు..
# జిల్లాకు రెడ్ అలర్ట్

మండలంలోని తుఫాన్ షెల్టర్లును అ?ధికారులు ఆదివారం పరిశీలించారు. వాటికి విద్యుత్ సరఫరా, ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. పాఠశాలలకు మూడు రోజులపాటు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో సమీప స్కూళ్లను కూడా పునరావాస కేంద్రాలుగా మార్చారు.ఇటీవల వర్షాల నుంచి తేరుకోని ప్రజలు ఇటీవల అల్పపీడన ప్రభావంతో నాలుగురోజులపాటు కురిసిన వర్షాల ప్రభావం నుంచి జిల్లా ప్రజానీకం ఇంకా తేరుకోలేదు. వాగులు, వంకలు, న దులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పలు చెరువులు నిండిపోయాయి. గుండ్లకమ్మకు 6,700 క్యూసెక్కుల నీరు ఎగువ నుంచి వస్తుండగా రెండు గేట్లు ఎత్తి 7000 క్యూసెక్కులు దిగువకు వదలుతున్నారు. పశ్చిమప్రాంతంలో ఇంకా వేలాది ఎకరాల్లో పంటలు నీటిలోనే ఉండగా వాటిని రక్షించుకొనే ప్రయత్నంలో రైతులు ఉన్నారు. ఈనేపథ్యంలో తుఫాన్ హెచ్చరికతో వారు ఆందోళన చెందుతున్నారు.
అధికారుల ముందస్తు జాగ్రత్తలుభారీ వర్షాలు కురిస్తే ఎదురయ్యే ఇబ్బందులను అంచనా వేసి అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడితే సహాయక చర్యల కోసం ప్రభుత్వ ఆదేశాలతో 27 మందితో కూడిన ఎన్‌డీఆర్‌ఎఫ బృందం ఒంగోలు చేరింది. పలుచోట్ల బోట్లు, ఎక్స్‌కవేటర్లు, ఆహారం, నీరు ఇతరత్రా సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలతో ఈనెల 27నుంచి 29 వరకు మూడు రోజులపాటు జిల్లాలో పాఠశాలలకు కలెక్టర్ రాజాబాబు సెలవులు ప్రకటించారు.

సముద్ర స్నానాలు నిషేధం

ముందస్తు జాగ్రత్తగా సముద్రతీరంలో బీచ్‌లకు ప్రజలు రాకుండా నిషేధాజ్ఞలు జారీ చేశారు. ప్రస్తుతం కార్తీక మాసం కావడంతో సోమవారం పవిత్ర స్నానాలకు పెద్ద సంఖ్యలో కనపర్తి, కొత్తపట్నం, ఈతముక్కల, పాకల తీరప్రాంతాలకు ప్రజలు వస్తారు. తుఫాన్ నేపథ్యంలో సముద్ర స్నానాలకు ఎవ్వరూ రావొద్దని అధికారులు హెచ్చరికలు చేయడమే కాక తీరప్రాంతాల్లో పోలీసు, రెవెన్యూ సిబ్బందితో గస్తీని కూడా ఏర్పాటు చేశారు. తీరం వద్దకు ఎవ్వరూ వెళ్లకుండా అడ్డంగా తాళ్లు కట్టారు. కొన్నిచోట్ల రోడ్లను బ్లాక్ చేశారు. మెరైన పోలీసు స్టేషన్ కొత్తపట్నంలో ఉంది. ఇక్కడి నుంచే జిల్లావ్యాప్తంగా తీరంలో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సమాచారం అందజేస్తున్నారు. మత్స్యకారులు ఎవ్వరూ సముద్రంలోకి వెళ్లరాదని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు

## వరికి వరద పోటు ఎడతెరిపిలేని వానలు



కోసిగి, అక్టోబరు 26 అల్పపీడన ప్రభావంతో ఎడతెరిపి లేని వానలు కురిస్తున్నాయి. చేతికొచ్చిన వరి పంట వందల ఎకరాల్లో నీట మునిగి రైతులకు అపార నష్టం వాటిల్లింది. మండల పరిధిలోని తుమ్మిగనూరు, సాతనూరు, కందుక రీరు, కడిదొడ్డి గ్రామాల్లో చేతికొచ్చిన వరి కంకులు ఈదురు గాలులకు నేలవాలాయి. కోతకు సిద్ధమైన వరి పంట చేతికందే సమయంలో అల్పపీడనంతో రైతులకు భారీ నష్టం చేకూర్చింది. తుంగభద్ర నదితీర ప్రాంతాల్లో వరి పొలాలు నీట మునగడంతో రైతులకు రూ.లక్షల్లో కలిగింది. సంబంధిత అధికారులు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. పత్తికాయలు నల్లబారి కిందకు పడిపోతుండటంతో పగిలిన పత్తి సైతం వర్షానికి తడిసిపోతుండటంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే పరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# కూలే స్థితిలో వార్డు సచివాలయ భవన సముదాయం

### పలు శాఖలకు నిలువ నీడ కరువు
### భయాందోళనలో ఉద్యోగులు
### ప్రజలకు తప్పని ఇబ్బందులు



**క్రైమ్ కౌంటర్ న్యూస్ , అక్టోబర్ 26 క్రిష్ణా :** పాలకొండలో ఇందిరానగర్ కాలనీలో ఉన్న సమీకృత ప్రభుత్వ కార్యాలయాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి. దీంతో సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహించాల్సి వస్తోంది. ఆయా కార్యాల యాలకు వచ్చేవారు సైతం తీవ్ర భయాందోళన చెందుతున్నారు. వాస్తవంగా 2011–12లో పాలకొండ ఆర్డీవోగా పనిచేసిన సాలూరు వెంకటేశ్వరరావు ఇందిరానగర్ కాలనీలో బీసీ బాలుర వసతిగృహ సముదాయానికి మరమ్మతులు చేపట్టి సమీకృత ప్రభుత్వ కార్యాలయ భవనంగా మార్చారు. సుమారు 15గా పైగా ప్రభుత్వ కార్యాలయాలను ఒకేచోట ఉండేలా చొరవ చూపారు. దీంతో ప్రభుత్వానికి కొంతమేర అద్దె ఖర్చులు తగ్గినట్టు అయింది. కార్యాలయాలు ఉండడంతో వివిధ పనులు మీద వచ్చే ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉండేది. అయితే ఆ భవనాలన్నీ ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకోగా.. విష సర్పాల బెడద కూడా వెంటాడుతోంది. ఇదీ పరిస్థితి...

సమీకృత ప్రభుత్వ కార్యాలయ భవనంలో డివిజనల్ పంచాయతీరాజ్, మత్స్య, కార్మిక శాఖలు, సబ్ డివిజన్ అంగన్‌వాడీ కేంద్రం, హౌసింగ్ డీఈ, ఏఈ, డీపీఆర్‌వో, బీసీ, ఎస్సీ సంక్షేమశాఖ అధికారి కార్యాలయాలు, గ్రామ కచేరీ, సచివాలయం, ఆధార్ సేవా కేంద్రం తదితర కార్యాల యాలు ఉండేవి. అయితే భవన సముదాయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో డీఎల్‌పీవో సిబ్బంది , డీఎల్‌డీవో కార్యాలయంలోని ఒక రూమ్‌లో తలదాచుకుంటున్నారు. హౌసింగ్ డీఈ కార్యాలయం, కార్మికశాఖ ప్రైవేట్ భవనాల్లోకి మారాయి. గ్రామ కచేరీ, డీపీఆర్‌వో కార్యాలయాలు మూతపడ్డాయి. బీసీ, ఎస్సీ వెల్ఫేర్ కార్యాలయాలు వేరోచోటకు తరలి వెళ్లాయి. మత్స్యశాఖకు భవనం కోసం అన్వేషిస్తున్నారు. ప్రస్తుతం సమీకృత భవనంలో సచివాలయం, మత్స్యశాఖ, ఆధార్ సేవా కేంద్రాలే ఉన్నాయి. సచివాలయ ఉద్యోగులు కూడా నగర పంచాయతీ ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. అయితే వారికి భవనం సమకూరకపోవడంతో అక్కడే కాలం వెల్లదీస్తు న్నారు. సచివాలయానికి సంబధించి శ్లాబు పై పెచ్చులు ఊడిపోవడంతో ఎప్పుడు ఏం జరుగుతుం దోనని ఆందోళన చెందుతున్నారు. ఇటీవల ఆధార్ సేవా కేంద్రంలో కంప్యూటర్ ధ్వంసమైంది. ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో అక్కడ ఉన్నవారంతా ఊపిరిపీల్చుకున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు, ఉద్యోగులు కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదించాం..

'మత్స్యశాఖ కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. ఆ భవనంలోకి విధులు నిర్వహిం చాలంటే భయమేస్తోంది. నూతన భవనం మంజూరు చేయాలని ప్రజాప్రతిని?ధులు, ఉన్నతాధికా రులకు నివేదించాం. ' అని మత్స్య శాఖ ఉ ద్యోగి ఎస్.శోభన్‌బాబు తెలిపారు.

# ఉచిత ఇసుకతో కాసుల వేట



### మాఫీయాకు కలిసొచ్చిన వెసులుబాట్లు
### నదీగర్భాలను కుళ్లబొడుస్తూ తవ్వకాలు
### నాటుబళ్లతో రహస్య ప్రదేశాల్లో నిల్వలు
### అక్కడి నుంచి లారీలు, ట్రాక్టర్లతో అమ్మకాలు
### పొరుగు జిల్లాలకూ యథేచ్ఛగా రవాణా

**క్రైమ్ కౌంటర్ న్యూస్ , అక్టోబర్ 26 క్రిష్ణా :**ఉచిత ఇసుక విధానం అక్రమార్కులకు బంగారుబాతులా మారింది. కాసులవర్షం కురిపిస్తోంది. నదులు, గెడ్డలు, వాగుల నుంచి నాటుబళ్లతో దర్జాగా తరలిస్తూ రహస్య ప్రదేశాల్లో గుట్టలు గుట్టలుగా నిల్వచేసి ఆపై ట్రాక్టర్లు, లారీలతో విక్రయాలకు దిగుతున్నారు. పట్టించుకోవాల్సిన యంత్రాంగం ప్రలోభాలకు లోనై చేష్టలుడిగి చూస్తోంది. ఇసుకాసురులు పట్టపగలే ప్రకృతి వనరులను దోచేస్తోంటే కనీసం స్పందించడం లేదు. మెంటాడలో చంపావతి నది, గుర్ల గెడ్డ, కూనేటి గెడ్డ, కుంటినవలస, పెదమేడపల్లి మధ్యలో నున్న వాగు నుంచి నిత్యం ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. ఇతర మండలాలకు తరలిపోతోంది.వైసీపీ ఏలుబడిలో ఇసుక ఎండమావిగా మారడంతో భవన నిర్మాణ రంగం పడకేసింది. ఆ రంగంపై ఆధారపడిన లక్షలాదిమంది కూలీలు, వ్యాపారులు ఆర్థిక ఇబ్బందులు పడ్డారు. ఆ దుష్ప్రభావం రాష్ట్ర ఆర్థికాన్ని సైతం కకావికలం చేసిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే ఉచిత ఇసుక విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ప్రారంభంలో ఎదురైన బాలారిష్టాలను అధిగమించి పకడ్బందీగా అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఫలితంగా భవన నిర్మాణా రంగం ఇప్పుడిప్పుడే పరుగులు తీస్తూ కూలీలు,వ్యాపారుల్లో మునుపటి ఉత్సాహం కనిపిస్తోంది. అయితే ఇప్పటికీ అక్కడక్కడ నెలకొన్న ఇసుక కొరతను అదనుగా చేసుకొని అక్రమార్కులు పుట్టుకొస్తున్నారు. ఉచిత ఇసుక విధానంలో ప్రభుత్వం కల్పించిన వెసలుబాట్లును ఆసరాగా చేసుకొని మాఫీయాను మించిన ఎత్తులతో ఇసుకను జిల్లా సరిహద్దులే దాటించేస్తున్నారు. ఇందులో భాగంగా సమీప నదులు, గెడ్డలు, వాగుల్లోని ఇసుకను సొంత అవసరాల ముసుగులో నాటుబళ్లతో రహస్య ప్రాంతానికి తరలిస్తూ అక్కడ పెద్ద ఎత్తున నిల్వచేస్తూ డిమాండును బట్టి అవతలివారితో ముందే కుదుర్చుకున్న రేటుకు అమ్మకాలు సాగిస్తూ రెండు చేతులా కాసులు పోగేసుకుంటున్నారు.

– ఇందులో మరో కోణం కూడా ఉంది. అక్రమార్జనకు అదీ ఇదీ, అక్కడా ఇక్కడా తేడా లేకుండా ఎక్కడబడితే అక్కడ నదీగర్భాలను కుళ్లబొడుస్తున్నారు. తవ్వకాలు జరిగిన ప్రదేశాలు ఊబిలా మారి అమాయకుల ప్రాణాలు తోడేస్తున్నాయి. అలాగే మూగజీవాలు కూడా ఇసుకాసురుల కాసుల కక్కుర్తికి బలైపోతున్న ఉదంతాలు వెలుగుచూస్తున్నాయి. ఇంత జరుగుతున్నా పట్టించుకోవాల్సిన అధికారుల్లో కొందరు ఏమీ పట్టనట్టు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది.

– ఇసుక అక్రమ రవాణా బాగోతం ఎక్కువగా చీకట్లోనే నడుస్తోంది. ఇతర జిల్లాలకు ఇసుక రవాణా చేయాల్సిన లారీలు, ట్రాక్టర్లు ఇసుక నిల్వలున్న రహస్య ప్రదేశానికి చేరుకున్నాక వాటితో వచ్చే కళాసీలు జెట్ స్పీడుతో లోడింగు పూర్తిచేస్తారు. మెరుపువేగంతో అవి అక్కడ్నుంచి మాయమైపోతుంటాయి. మార్గమధ్యలో పట్టుబడితే అమ్మకం, కొనుగోలుదారులకు మధ్య ముందుగా కుదిరిన ఒప్పందం ప్రకారం ఇరువర్గాలు నడుచుకుంటాయి. ఏం చేసైనా సరే కేసులు లేకుండా బయటపడడమే ఒప్పందం సారాంశం.

– ఇసుక బాగోతం ఇంత యథేచ్ఛగా జరుగుతున్నా కనీస చర్యలు కనిపించకపోవడంతో పాతవారికి తోడుగా కొత్త అక్రమార్కులు సైతం పుట్టుకొచ్చి వాగులు,గెడ్డలు,నదుల గర్భాలను తవ్వుకుపోతున్నారు.

– స్థానిక అవసరాలకు మాత్రమే ఇసుకను వినియోగించాలని, మండల సరిహద్దులు దాటకుండా చూడాలని కొద్దిరోజుల క్రితం జరిగిన జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశంలో కలెక్టర్ రామసుందర్‌రెడ్డి నిర్దేశించారు. నిబంధనల ఉల్లంఘనులకు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. వీటిని ఇసుకాసురులు పట్టించుకోవడం లేదు. అధికారులూ నిఘా పెట్టడం లేదు.

# ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్‌లో పనిచేయని డిజిటల్ బోర్డులు, పాడైన తాగునీటి కుళాయిలు

**క్రైమ్ కౌంటర్ న్యూస్ , అక్టోబర్ 26 క్రిష్ణా :**జిల్లాలో అమృత్‌భారత్ పథకం కింద పలు రైల్వేస్టేషన్లలో చేపడుతున్న అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ పనులు మంజూరై సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా పూర్తికావడం లేదు. తాగేందుకు నీరు ఉండదు. విశ్రాంతి తీసుకుందామంటే గదులు ఉండవు. కొన్నిచోట్ల ప్లాట్‌ఫాంలపై పైకప్పులు లేవు. మరుగుదొడ్లకు నిత్యం తాళాలు వేసి ఉంటాయి. అత్యవసర వేళ ప్రయాణికులు ఆరుబయటకు పరుగెత్తాల్సిన పరిస్థితి. కొత్త పనుల పేరిట పాత విశ్రాంతి భవనాలు, మరుగుదొడ్లు కూల్చేసిన అధికారులు వాటి స్థానంలో తాత్కాలిక ఏర్పాట్లు చేయలేదు. అరకొర సదుపాయాలతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

పలాస రైల్వేస్టేషన్‌లో వసతుల్లేవ్

అమృత్‌భారత్ పథకం కింద పలాస రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేసేందుకు రెండున్నరేళ్ల కిందట రూ. 24.5 కోట్ల నిధులు విడుదలయ్యాయి. అయితే, ఈ పనులు నత్తనడకన సాగుతున్నాయి. రైల్వేస్టేషన్‌లోని రెండు ప్లాట్‌ఫాంలకు గ్రానైట్ ఫ్లోరింగ్, షెల్టర్లు వేస్తున్నారు. ఇంకా మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. ఆదాయం వచ్చే షాపులను ఏర్పాటు చేశారే తప్ప ప్రయాణికులకు అవసరమయ్యే వసతులను మాత్రం రైల్వే అధికారులు మరిచిపోయారు. ఒకటో నెంబరు ప్లాట్‌ఫాంను టిక్కెట్ కౌంటర్ కార్యాలయానికి మార్చాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నా ఇంకా పనులు చేపట్టడం లేదు. కొత్త ఫుట్‌పాత్‌బ్రిడ్జి నిర్మాణం, కొత్త ప్లాట్‌ఫాం ఏర్పాటు, స్టేషన్‌ను ఆధునికీకరించడం వంటి పనుల్లో పురోగతి లేదు. కేవలం స్టేషన్‌కు ముందు భాగంలో అరకొరగా పనులు చేపట్టారు. మొత్తం పనులు పూర్తి కావాలంటే కనీసం మరో రెండేళ్ల సమయం పట్టే అవకాశం ఉంది. కూటమి ప్రభుత్వ పాలనలో వాటిని పూర్తిచేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఇచ్ఛాపురంలోనూ అదే దుస్థితి

ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్‌లో కూడా అమృత్‌భారత్ అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. కొత్తవి నిర్మాణం కోసం స్టేషన్‌లో ఉన్న మరుగుదొడ్లు, విశ్రాంతి భవనాన్ని అధికారులు కూల్చేశారు. వాటి స్థానంలో తాత్కాలిక ఏర్పాట్లు చేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టిక్కెట్ కౌంటర్ వద్ద కుర్చీలు లేవు. రైల్వే ఎంక్వైరీ గది స్టేషన్ లోపల ఉండడంతో రైలు సమాచారం తెలుసుకొనేందుకు ప్రయాణికులు ప్లాట్‌ఫాం టికెట్ కొనుగోలు చేసి స్టేషన్‌లోకి వెళ్లాల్సి వస్తోంది. స్టేషన్‌లో ర్యాంపులు లేకపోవడంతో దివ్యాంగులను వారి కుటుంబ సభ్యులు మోసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. రైళ్ల సమాచారాన్ని తెలుసుకునేందుకు డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేసి నెలలు గడుస్తున్నా ఇంకా వినియోగంలోకి రాలేదు. ఒకటో నెంబర్ ప్లాట్‌ఫాంలో చల్లని నీరు తాగేందుకు ఫ్రిజ్‌లు ఏర్పాటు చేశారు. అక్కడ గ్లాస్ కూడా ఉంచకపోవటంతో చేతులతోనే ప్రయాణికులు నీరు తాగుతున్నారు. రెండో ప్లాట్‌ఫాంలో ఉన్న ఫ్రిజ్‌లు మూలకు



చేరాయి. ఇక్కడ ఉన్న మరుగుదొడ్డికి నిత్యం తాళం వేసి ఉంటుంది. ఇప్పటికైనా రైల్వే అధికారులు స్పందించి మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ నెల 23న ఖుర్దా డివిజన్ ఏసీఎం అవిక్ కుమార్ గైన్ ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్‌ను పరిశీలించారు. రైల్వేస్టేషన్‌లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లు, రైల్వే సిబ్బందికి సూచించారు.

తిలారు, ఉర్లాంలో.. నరసన్నపేట నియోజకవర్గం పరి?ధిలో తిలారు, ఉర్లాం రైల్వేస్టేషన్లు ఉన్నాయి. నరసన్నపేట, జలుమూరు, సారవకోట, పాతపట్నం మండలాలకు చెందిన ప్రజలు ఎక్కువగా తిలారు రైల్వేస్టేషన్ నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. ఉర్లాం స్టేషన్ నుంచి నుంచి విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ వంటి పట్టణాలకు, ఇటువైపు పలాస, ఇచ్ఛాపురం, పూరి వరకు ప్రయాణాలు చేస్తుంటారు. తిలారు రైల్వే స్టేషన్‌లో ఇటీవల టిక్కెట్ బుకింగ్ గదులను నూతనంగా నిర్మించారు. ప్లాట్‌ఫాంపైన కొంత భాగం మాత్రమే రేకులు వేశారు. దీంతో వర్షానికి, ఎండకు ప్రయాణికులు చెట్ల కింద నిరీక్షించాల్సి వస్తుంది. కుళాయిలు, మరుగుదొడ్లు ఉన్నా నీటి సౌకర్యం లేదు. మరగుదొడ్ల గదులకు తాళాలు వేసి ఉంటాయి. ఈ స్టేషన్‌లో విశాఖ డీఎంయూ, విశాఖ, పూరి– తిరుపతి, గుణుపూర్ ఎక్స్‌ప్రెస్, ఈఎంయూ, ఇంటర్ సిటీ మాత్రమే ఆగుతాయి. బరంపురం – విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్, ప్రశాంతి తదితర ఎక్స్‌ప్రెస్‌లు, సూపర్‌ఫాస్ట్ సర్వీసులకు హాల్ట్ కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఉర్లాం రైల్వేస్టేషన్‌లో పాసింజర్ రైళ్లు, గుణుపూర్ ఎక్స్‌ప్రెస్‌కు మాత్రమే హాల్ట్ ఉంది. ఇక్కడ ప్లాట్‌ఫాం అధ్వానంగా ఉంది. ఎక్కడికక్కడే ఎగుడుదిగుడుగా ఉ ండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. తాగునీటి సౌకర్యం లేదు. మరుగుదొడ్లు లేక అత్యవసర వేళ ప్రయా ణికులు బయటకు పరుగులు తీయాల్సి వస్తుంది. కనీసం క్యాంటీన్ సదుపాయం కూడా లేదు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఈవోకు వెండి సామగ్రిని అందిస్తున్న దాతలు



**క్రైమ్ కౌంటర్ న్యూస్ , అక్టోబర్ 26 క్రిష్ణా :** కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి భక్తులు వెండి సామగ్రి వితరణ చేశారు. ఆదివారం బండి ఆత్మకూరు మండలం పార్నపల్లె గ్రామానికి చెందిన దేరెడ్డి నాగిరెడ్డి, దేరెడ్డి నాగమునీశ్వరరెడ్డి వారి కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం రూ. 5 లక్షల విలువైన 3.244కిలోల వెండి బిందె, పళ్లెం, చెంబును ఈవో రామకృష్ణకు అందజేశారు. భక్తులను సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పాణ్యం శిక్షణా సబ్ ఇనస్పెక్టర్ ధనుంజయ, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, అర్చకులు నారాయణ స్వామి, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# మహిళా భద్రతపై పోలీసుల చర్యలు



**క్రైమ్ కౌంటర్ న్యూస్ , అక్టోబర్ 26 క్రిష్ణా :** మహిళలు, బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, నేరాలను పూర్తిగా అరికట్టే దిశగా జిల్లా పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఎస్పీ సతీష్‌కు మార్ ఆదేశాలతో ఆదివారం జిల్లా వ్యాప్తంగా నేరస్థులను, రౌడీషీటర్లను పోలీసుస్టేషన్లకు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ ఓ ప్రకటనలో తెలియచేస్తూ... మహిళలు, విద్యార్థినుల పట్ట అసభ్యకర ప్రవర్తనను మానుకోవాలన్నారు. లేకుంటే కఠిన చర్యలు తప్పవని హె చ్చరించారు. నేరస్థుల్లో సానుకూల మార్పులు రావాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేసమయంలో మహిళల భద్రత, సామాజిక శాంతి భద్రతల పరిర క్షణలో భాగంగా పో లీసులు నిరంతరం అప్రమత్తంగా ఉ ండాలని ఎస్పీ తెలిపారు. ఆ మేరకు పోలీసు అధికారులు జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బత్తలపల్లి: మండలపరిధిలోని రామాపురం గ్రామంలో ఆదివారం రాత్రి వారధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు, మహిళల పట్ల అఘాయిత్యాలు, రోడ్డు ప్రమాదాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల అనర్థాలు, సైబర్ నేరాలపై డీఎస్పీ హేమంత కుమార్ ఎల్ఈడీ డిస్‌ప్లే ద్వారా అవగాహన కల్పించారు. సీఐ ప్రభాకర్, ఎస్ఐ సోమశేఖర్ పాల్గొన్నారు.

# సినిమా



## పచ్చళ్ల పాపకు ఊహించని షాక్..

బి?గ్?బాస్ హౌస్ లో ఎప్పుడేం జరుగుతుందో ఊహించడం కష్టమే. ఒక్కో కంటెస్టెంట్ స్ట్రాటజీ, గేమ్ , మాట తీరు ఒక్కో విధంగా ఉంటుంది. హౌస్ లోకి వెళ్లకముందు పాజిటివ్ ఫాలోయింగ్ ఉన్నవారు చివరకు నెగిటివిటీతో బయటకు వచ్చిన సందర్భాలు బోలేడు. కొన్నిసార్లు ఊహించని కంటెస్టెంట్స్ ఎలిమినేట్ అవుతుంటారు. మరికొన్ని సార్లు ఓటింగ్ తక్కువ వచ్చిన కంటెస్టెంట్స్ సైతం హౌస్ లో చివరి వరకు నెట్టుకోస్తాడు బి?గ్?బాస్. ఇక ఇప్పటివరకు సీజన్ 9లో ఊహించిన ఎలిమినేషన్స్ జరిగినప్పటికీ.. శ్రీజ దమ్మును అనుహ్యంగా బయటకు పంపించారు. దీంతో ఆమెది అన్ ఫెయిర్ ఎలిమినేషన్ అని.. ఎలాగైనా శ్రీజ రీఎంట్రీ ఉండాలంటూ డిమాండ్ చేస్తున్నారు నెటిజన్స్. ఇక ఇప్పుడు మరో ఎలిమినేషన్ సమయం దగ్గర పడింది. ఇప్పటికే ఆదివారం ఎపిసోడ్ షూటింగ్ కంప్లీట్ అయిటన్లుగా తెలుస్తోంది.ఇక ముందు నుంచి ఊహించనట్లే హౌస్ నుంచి పచ్చళ్ల పాప అలియాస్ రమ్య మోక్ష ఎలిమినేట్ అయినట్లు టాక్. వైల్డ్ కార్డ్ ఎంట్రీగా వచ్చిన రమ్య మోక్ష.. ఫుల్ నెగిటివిటీతో హౌస్ లోకి అడుగుపెట్టింది. ఇక రావడంతోనే తనూజను అటాక్ చేసింది. ఆమె పర్సనల్ విషయాల గురించి మాట్లాడుతూ.. బ్యాక్ బిచింగ్ చేస్తూ నెగిటివిటీని మూట గట్టుకుంది. అబ్బాయిలతో ఫిజికల్ టాస్కులలో గట్టిగానే పోటీపడుతున్నప్పటికీ ఆమె నోటి దురుసు కారణంగా విపరీతమైన నెగిటివిటీ వచ్చింది. తనూజ, కళ్యాణ్ రిలేషన్ గురించి అనవసర వ్యాఖ్యలు చేయడం.. ఇతర కంటెస్టెంట్స్ దగ్గర అటిట్యూడ్ చేయడం ఆమెకు మైనస్ అయ్యాయి. ఈ వారం నామినేషన్లలో రీతూ, సాయి శ్రీనివాస్, దివ్య, తనూజ, సంజన, కళ్యాణ్ ఉండగా.. వీరిలో సాయి శ్రీనివాస్, రమ్యకు తప్పితే మిగతా అందరికి మంచి ఓటింగ్ వచ్చింది. అయితే రమ్య నోటి దురుసుతో చిరాకు పడిన అడియన్స్ ఆమెను ఎలాగైనా బయటకు పంపించాలని సాయి శ్రీనివాస్ కు ఓటింగ్ గుద్దిపడేశారు. రమ్య డేంజర్ జోన్ లోకి వచ్చేసింది.ఇక ఇప్పుడు రమ్య మోక్ష ఎలిమినేట్ అయ్యింది. ఈవారం డబుల్ ఎలిమినేషన్ అయిన సంగతి తెలిసిందే. టైఫాయిడ్, డెంగ్యూ, జ్వరంతో బాధపడుతున్న ఆయేషా.. స్వయంగా హౌస్ నుంచి బయటడకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు రమ్య మోక్ష ఎలిమినేట్ అయ్యింది. అయితే ఇప్పుడు వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈవారం ఎలిమినేట్ అయిన కంటెస్టెంట్స్ తిరిగి రీఎంట్రీ ఇవ్వనున్నారని.. అందులో ఇద్దరు కంటెస్టెంట్స్ తిరిగి హౌస్ లో ఉండనున్నారని తెలుస్తోంది.





## చలికాలంలో నెల రోజుల పాటు తేనె తాగితే ఏం జరుగుతుందో తెలుసా?

తేనె సహజమైన తీపి పదార్థం. ఇది ఎంజైములు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా కలిగి ఉంటుంది. రోగనిరోధక శక్తిని పెంచి, గొంతు నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా శీతాకాలంలో తేనె తినడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ ప్రయోజనాలు శీతాకాలపు ఆరోగ్యానికి ఎలా దోహదపడతాయో తెలుసుకుందాం. తేనెను మితంగా తీసుకున్నప్పుడు అది మన ఆరోగ్యానికి పలు రకాలుగా తోడ్పడుతుంది.రోగనిరోధక శక్తి పెంపు: తేనెలో యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. శీతాకాలపు జలుబు, ఫ్లూ వంటి వాటిని నివారించడంలో కీలకం.

దగ్గు, గొంతు నొప్పి ఉపశమనం: తేనెలో దగ్గును అణిచివేసే లక్షణాలు ఉన్నాయి. ఇది గొంతు నొప్పిని తగ్గించడానికి సహజ నివారణగా పనిచేస్తుంది. రాత్రి పడుకునే ముందు కొద్దిగా తీసుకుంటే దగ్గు తగ్గుతుంది.

యాంటీఆక్సిడెంట్లు పుష్కలం: తేనె యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటుంది. ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి, శరీర కణాలను రక్షించడానికి సహాయపడతాయి. ఇది దీర్ఘకాలిక ఆరోగ్యానికి దోహదపడుతుంది.

జీర్ణక్రియ మెరుగుదల: తేనె ఎంజైమ్‌లను కలిగి ఉంటుంది. ఇవి ఆహారం జీర్ణం కావడాన్ని మెరుగుపరుస్తాయి. జీర్ణ సమస్యలను తగ్గిస్తాయి.

శక్తి వనరు: తేనెలో సహజ చక్కెరలు ఉన్నాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. చలికాలంలో చురుకుగా ఉండడానికి ఇది ఉపయోగపడుతుంది.

శుద్ధి చేసిన చక్కెర ప్రత్యామ్నాయం: మితంగా తీసుకున్నప్పుడు, తేనె శుద్ధి చేసిన చక్కెర కంటే ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా ఉంటుంది. టీ లేక స్వీట్లలో దీనిని వాడవచ్చు. తేనె ఒక రకమైన చక్కెర మాత్రమే. డయాబెటిస్ లేక నిర్దిష్ట ఆహార పరిమితులు పాటించే వారు దీనిని మితంగానే తీసుకోవాలి.

శీతాకాలంలో మీరు ఒక నెల రోజుల పాటు మితంగా తేనెను తీసుకుంటే, అది మీ ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. తేనెలోని యాంటీమైక్రోబయల్ యాంటీఆక్సిడెంట్ లక్షణాల కారణంగా, మీ రోగనిరోధక శక్తి పెరుగుతుంది, దీనివల్ల జలుబు, దగ్గు వంటి సాధారణ శీతాకాలపు అనారోగ్యాల నుండి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా, తేనె గొంతు నొప్పిని ఉపశమనం చేసి, దగ్గును తగ్గిస్తుంది. అంతేకాక, ఇది శుద్ధి చేసిన చక్కెర కంటే ఆరోగ్యకరమైన శక్తి వనరుగా పనిచేసి, జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. అయితే, తేనెను కేవలం మితంగానే తీసుకోవడం, డయాబెటిస్ వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహా తీసుకోవడం ముఖ్యం.



## చింత గింజలతో ఎంత ఆరోగ్యమో తెలిస్తే ఒక్క గింజ పడేయరు..!

చింతపండు గింజలు అనేక పోషకాలు, ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. వాటిలో ప్రోటీన్, ఫైబర్, అమైనో ఆమ్లాలు, మెగ్నీషియం, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు అధికంగా ఉన్న చింతపండు గింజలను వేయించి, పొడిగా లేదా స్మూతీలు, సూప్‌లు, సాస్‌లలో కలపవచ్చని ఆమె వివరించారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, చింతపండు గింజలు ఆర్థరైటిస్‌కు ప్రత్యక్ష చికిత్సగా పనిచేయవు. కానీ, వాటి లక్షణాలు శరీరంలో మంట, నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి.

ఎవరు తినకూడదు? : చింతపండు గింజలను ఎక్కువగా తీసుకోవడం వల్ల అజీర్ణం లేదా గ్యాస్ సమస్యలు వస్తాయి. డయాబెటిస్ మందులు తీసుకునే వ్యక్తులు ఈ విత్తన పొడిని తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి. గర్భిణీ స్త్రీలు లేదా పిల్లలు దీనిని తీసుకునే ముందు ఆరోగ్య సంరక్షణ నిపుణులను సంప్రదించాలి.

ఎలా ఉపయోగించాలి: చింతపండు గింజలను ఎండబెట్టి వేయించి పొడిగా చేసుకోవాలి. మీరు ఈ పొడిని ప్రతిరోజూ 1/2 టీస్పూన్ వేడి నీటిలో కలిపి తాగవచ్చు. లేదా తేనెతో కలిపి తినవచ్చు. మీరు ఈ పొడిని తులసి లేదా నీటితో కలిపి ఫేస్ మాస్క్‌గా కూడా అప్లై చేసుకోవచ్చు.

## 7 నెలల తర్వాత రీఎంట్రీ.. కట్‌చేస్తే.. ఆస్ట్రేలియాలో అత్యధిక పరుగులు..

దాదాపు ఏడు నెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వచ్చిన రోహిత్ శర్మ, ఆస్ట్రేలియా పర్యటనలో అద్భుత ప్రదర్శన చేశాడు. భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో అతను అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అతను ఒక సెంచరీతో సహా మొత్తం 202 పరుగులు చేశాడు. సిడ్నీ %వాణ×%లో అతను ప్లేయర్ ఆఫ్ ది సిరీస్, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. మూడవ %వాణ×%లో, రోహిత్ 125 బంతుల్లో అజేయంగా 121 పరుగులు చేశాడు. రెండు క్యాచ్‌లు కూడా తీసుకున్నాడు.

రోహిత్ బరువు తగ్గడం వల్ల ప్రయోజనం పొందాడా..?

భారత మాజీ క్రికెటర్ ఆర్. అశ్విన్ రోహిత్ శర్మను ప్రశంసలతో ముంచెత్తాడు. రోహిత్ గురించి అత్యంత అద్భుతమైన విషయం ఏమిటంటే అతను పూర్తిగా ఫిట్‌గా కనిపించాడని అతను చెప్పాడు. అందుకే అతను పరుగులు చేసి ముందుకు సాగగలిగాడు. గిల్‌తో కలిసి పరిగెత్తేటప్పుడు అతను మూడవ పరుగు కూడా కోరుకున్నాడు. కానీ, గిల్ నిరాకరించాడు. బ్యాటింగ్ నాణ్యత ఎల్లప్పుడూ బాగుంటుంది. కానీ, ఫిట్‌గా ఉన్నప్పుడు, తేలికగా భావిస్తారు. మీ నైపుణ్యాలు మెరుగుపడతాయి. రోహిత్ అద్భుతంగా కనిపించాడు. అతను పూర్తిగా సిద్ధంగా, సమతుల్యంగా కనిపించాడు.

రోహిత్, కోహ్లీలపై నమ్మకం ఉంచండి..

"గత దశాబ్దంలో రోహిత్ అత్యుత్తమ వైట్-బాల్ బ్యాట్స్‌మెన్‌లలో ఒకడు. విరాట్, రోహిత్ ఇద్దరూ పరుగులు చేస్తారని నాకు ఎప్పుడూ పూర్తి నమ్మకం ఉంది" అని అశ్విన్ అన్నారు. రోహిత్ ప్రదర్శనతో, భారత జట్టు సిడ్నీ వన్డేను తొమ్మిది వికెట్ల తేడాతో గెలుచుకుంది. సిరీస్‌లో క్లీన్ స్వీప్ నుంచి కాపాడుకుందని తెలిపాడు.సిడ్నీ వన్డేలో రోహిత్ శర్మ ఎన్ని పరుగులు చేశాడు?

ఆస్ట్రేలియాతో జరిగిన సిడ్నీ వన్డేలో రోహిత్ శర్మ 125 బంతుల్లో 121 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు.

ఆస్ట్రేలియాతో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ ఎన్ని పరుగులు చేశాడు?

మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో అత్యధిక పరుగులు (202) చేసిన రోహిత్ శర్మ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికయ్యాడు.




## అది చూసి సెలెక్ట్ చేస్తారా? బీసీసీఐ ఒక రేంజ్‌లో విరుచుకుపడ్డ అజింక్యా రహానె!

ముంబై జట్టు 2025-26 రంజీ ట్రోఫీలో ఛత్తీస్‌గఢ్‌తో రెండో రౌండ్ మ్యాచ్ ఆడుతోంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై జట్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి 8 వికెట్ల నష్టానికి 406 పరుగులు చేసింది. జట్టు తరపున సీనియర్ బ్యాట్స్‌మన్ అజింక్య రహానె తన 42వ ఫస్ట్-క్లాస్ సెంచరీని సాధించాడు. అజింక్య రహానే ఇన్నింగ్స్ ముంబైని ఇబ్బందుల నుండి కాపాడింది. అతను బ్యాటింగ్ కు దిగే సమయానికి ముంబై 3 వికెట్లకు 38 పరుగులు చేసి కష్టాల్లో పడింది. ఆ తర్వాత రహానే జట్టు ఇన్నింగ్స్ ను నడిపించాడు, 303 బంతుల్లో 21 ఫోర్లతో సహా 159 పరుగులు చేశాడు. ఈ చిరస్మరణీయ ఇన్నింగ్స్ తర్వాత మీడియాతో మాట్లాడిన రహానే, టీమ్ ఇండియాకు తిరిగి రావడం గురించి ఒక ముఖ్యమైన ప్రకటన చేశాడు. 'ఎంపికకు వయస్సు అడ్డంకి కాకూడదు. ఇది వయస్సు గురించి కాదు, ఉద్దేశ్యం గురించి. ఇది ఎర్ర బంతితో అభిరుచి, కృషి గురించి. ఏజ్ ఎక్కువ ఉందని నిర్లక్ష్యం చేయడంతో నేను ఏకీభవించను. ఎందుకంటే మైఖేల్ హస్సీ 30 ఏళ్ల వయసులో ఆస్ట్రేలియాలో అరంగేట్రం చేసి చాలా పరుగులు చేశాడు. రెడ్-బాల్ క్రికెట్‌లో అనుభవం ముఖ్యం. ఆస్ట్రేలియాలో భారత జట్టుకు నా అవసరం ఉందని నేను భావిస్తున్నాను. 34-35 తర్వాత ఆటగాళ్లు వృద్ధులని ప్రజలు భావిస్తారు. కానీ రెడ్-బాల్ క్రికెట్‌పై ఆసక్తి ఉన్న ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలి. "సెలెక్టర్లు గణాంకాలపైనే కాకుండా ఉద్దేశ్యం, అభిరుచిపై దృష్టి పెట్టాలి. ఇది ఎల్లప్పుడూ ప్రదర్శన గురించి కాదు, కానీ ఒక ఆటగాడు ఎర్ర బంతితో ఆడటానికి ఎంత అంకితభావంతో ఉన్నాడనేది ముఖ్యం" అని రహానె అన్నాడు.

అజింక్య రహానే చివరిసారిగా టీం ఇండియా తరపున ఆడినప్పటి నుండి రెండు సంవత్సరాలకు పైగా అయ్యింది. అతను చివరిసారిగా జూలై 2023లో భారతదేశం తరపున టెస్ట్ మ్యాచ్ ఆడాడు. అప్పటి నుండి సెలెక్టర్లు అతనికి అవకాశం ఇవ్వలేదు. అతని గత రెండు దేశీయ సీజన్లు కూడా అంతగా ఆకట్టుకోలేకపోయాయి. ఇవన్నీ ఉన్నప్పటికీ, పోరాటాన్ని వదులుకోని రహానే, ఇప్పటికీ తిరిగి రావాలని ఆసక్తిగా ఉన్నాడు.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .H NO : 21-119, WEST IBRAHIMPATNAM, KRISHNA, ANDHRA PRADESH - 521456.. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.